



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 28 ఏప్రిల్ 2025 - పేజీలు 8






# జీఎంసీ మేయర్ ఎన్నిక నామమాత్రమేనా..!?

- గెలుపు ధీమాలో టిడిపి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర
- మెజార్టీ సభ్యులు మేమే.. గెలుపు మాదే అంటున్న వైసీపీ
- వైసీపీ మేయర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అచ్చాల వెంకటరెడ్డి
- వైసిపి సభ్యులు క్రాస్ ఓటింగ్ చేయొద్దంటూ విప్ జారీ
- నేడు మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న అచ్చాల వెంకటరెడ్డి..
- టిడిపి గెలుపు కోసం కేంద్ర మంత్రి, ముగ్గురు ఎమ్మెల్యేలు ఒక ఎమ్మెల్సీ కృషి...

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గత మున్సిపల్ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉంది. రాష్ట్రమంతటా జగన్ ప్రభంజనం మారు మరుగుతున్న వేళ సునాయాసంగా దాదాపు అన్ని మున్సిపాలిటీలను వైసిపి కైవసం చేసుకుంది. అలా వైసిపి అత్యధిక మెజారిటీతో గెలిచిన మునిసిపాలిటీలలో గుంటూరు నగరపాలక సంస్థ ఒకటి. అనంత కాలంలో జరిగిన రాజకీయ పరిణామాలు, ప్రభుత్వంపై వ్యతిరేకత, వైసిపి మేయర్ పట్ల వ్యతిరేకత, ఆనక ప్రభుత్వం మారిపోవడంతో రాష్ట్రంలోని అన్నిచోట్ల రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. సుమారు 47 వైసిపి కార్పొరేటర్లు గెలిచినప్పటికీ నేడు 26 మంది కార్పొరేటర్లు మాత్రమే వైసీపీలో నిక్కచ్చిగా నిలబడిన పరిస్థితి ఉంది. మిగిలిన వారంతా టిడిపిలోకి వెళ్లిపోయిన పరిస్థితి. గుంటూరు నగరపాలక

మిగతా 3వ పేజీలో

# నేడే జీఎంసీ మేయర్ ఎన్నిక..

- ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతాయి
- ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించన జేసీ భార్గవ తేజ

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికకు సోమవారం జరగనున్న ప్రత్యేక సమావేశంకు సంబంధించి సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవతేజ అధికారులను ఆదేశించారు. మేయర్ ఎన్నిక జరిగే నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాట్లను జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, కౌన్సిల్ సెక్రెటరి బి.శ్రీనివాసరావు, డిఎస్పీ అజీజ్, లాలాపేట ఎస్ హెచ్ఓ శివ ప్రసాద్‌లతో కలిసి పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక ను ఏప్రిల్ 28వ ఉదయం 11 గంటలకు జిఎంసి ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నిక కు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు వివరిస్తూ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశమునకు కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 10:30 గంటలకు తమ గుర్తింపు కార్డులతో హాజరు కావాలని, సభ్యులు మినహా ఇతరులు ఎవరినీ సమావేశంలోనికి అనుమతించబడరని తెలిపారు. మొబైల్ ఫోన్ లకు కూడా అనుమతి లేదన్నారు. ఎన్నికలు జరిగే జిఎంసి ప్రధాన కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటున్నందున ర్యాలీలు, గుంపుగా రావడానికి వీలు లేదని, అందుకు తగిన విధంగా బారీ

మిగతా 3వ పేజీలో




# అస్తమాతో నిత్యం జాగ్రత్తగా ఉండాలి..



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న పాశ్రామికీకరణతో వెల్లువెత్తుతున్న కాలుష్యం కారణంగా ఈ రోజులలో ఎక్కువ మంది పౌరులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇంటర్ వెన్షనల్ పలమనాలజిస్ట్, శ్రీ అంజలి హాస్పిటల్ అధినేత డాక్టర్ బి.దుర్గాప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కకరూ ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో శ్వాస కోస వ్యాధులకు సంబంధించి తీసుకోవాల్సిన కనీస జాగ్రత్త చర్యలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో అనేకమైన పద్ధతులలో శ్వాసకోసానికి సంబంధించిన వ్యాధులు అనేకం వైరల్‌గా మారి ప్రబలుతున్నాయి. కొన్ని జబ్బులకు ఇప్పటికీ శాశ్వత పరిష్కారానికి మందులు కనుకొనే ప్రక్రియలోనే మన ప్రభుత్వాలు ఉన్నాయి.. ఇటువంటి విపత్కర పరిస్థితులను, కరోనా లాంటి భయంకరమైన రోగాల బారిన పడి విలువైన జీవితాన్ని కోల్పోకుండా ఉండాలి అంటే ఏడాదికి ఒక మారు ఫుల్ బాడీ చెక్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది నా అభిప్రాయం.

**అస్తమాతో నిత్యం జాగ్రత్తగా ఉండాలి...**

సీజనల్‌గా వచ్చే వ్యాధులలో ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించింది వర్షాకాలం, చలికాలంలో వచ్చే సమస్యలలో ముఖ్యమైనవి ఆస్తమా, అలర్జిక్ ఆస్తమా ( నెమ్ము) అంటారు. దీనికి మరో పేరు బ్రౌన్ కాయిల్ ఆస్తమా అని కూడా పిలుస్తారు, ఇది మీ ఊపిరితిత్తులను ప్రభావితం చేసే వ్యాధి. ఇది జీవితకాలం

మిగతా 3వ పేజీలో

- బయటి ఆహార పదార్థాలకు, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి
- అతి తక్కువ ఫీజులతోనే మెరుగైన వైద్యం
- గుండె మరియు ఊపిరితిత్తుల వ్యాధులకు ప్రత్యేక వైద్యసేవలు
- డాక్టర్ దుర్గాప్రసాద్ ఇంటర్ వెన్షనల్ పల్మనాలజిస్ట్, శ్రీ అంజలి హాస్పిటల్ అధినేత



# ప్రముఖ సైంటిస్టు నీలి కృష్ణరాజేంద్రకు ఆత్మీయసత్కారం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరానికి చెందిన ప్రముఖ సైంటిస్ట్ నీలి కృష్ణ రాజేంద్ర కు చింతక్రింది కనకయ్య ఉన్నత పాఠశాల పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం ఘనంగా సత్కరించారు. దేశం గర్వించే స్థాయిలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న తమ బ్యాచ్ విద్యార్థి కృష్ణరాజేంద్రను 1982బ్యాచ్ పదోతరగతి పూర్వవిద్యార్థుల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తాడికొండ తిరుమలరావు, రావెల శ్రీనివాసరావు, కె.సీతారామప్రసాద్, డాక్టర్ తాడిపర్తి శ్రీనివాసరావు, దామర్ల కుబేరస్వామి, వుడతా వెంకటేశ్వర్లు, వాల్మికి శ్రీనివాసరావు, దేవుళ్ల పుల్లయ్య, దామర్ల వీరాంజనేయులు, గంగాధరరెడ్డి, గోలి శ్రీకృష్ణదేవరాయలు తదితరులు స్థానిక శ్రీ భద్రావతి సమేత భావనారుషిస్వామి కళ్యాణ మండపంలో నీలి కృష్ణరాజేంద్రకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ శాసనసభకమిటీ కార్యదర్శి కోనేరు సురేష్ బాబు మాట్లాడుతూ ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పూర్వవిద్యార్థులు నాటి తమ సహచర విద్యార్థి అయిన నీలి కృష్ణరాజేంద్రకు సత్కారం చేయడం అభినందనీయమన్నారు. భారత రక్షణ రంగం త్రివిధ దళాలలో వైమానిక దళం కీలకమైనది. వాయుసేన అంబుల పొదిలో ఒక ఆయుధాన్ని తయారుచేయడమంటే.. కృష్ణరాజేంద్రను గౌరవించడం కాదు.. వారి గురించి మాట్లాడడం ద్వారా మనల్నిమనం గౌరవించుకోవడమని అన్నారు. భారతదేశ రక్షణరంగంలో ప్రముఖపాత్ర వహిస్తున్నటువంటి ఏఎంసీఏ ప్రాజెక్టు డైరెక్టర్ గా విశేషమైన సేవలందిస్తున్న కృష్ణరాజేంద్రను ఈ విధంగా తాను కలుసుకోవడం ఎంతో ఆనందంగావుందన్నారు. అనంతరం కృష్ణ రాజేంద్ర దంపతులను వేదాశీర్వచనాలు, మేళతాళాల నడుమ పూర్వవిద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణరాజేంద్ర తల్లిదండ్రులు, తమ గురువులు అయిన గుణేశ్వరరావు, విజయకుమారి దంపతులను కూడా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి నాటి గురువులనుకూడా ఆహ్వానించడం విశేషం. సన్మానగ్రహీత కృష్ణరాజేంద్ర మాట్లాడుతూ తన జీవితంలో ఈ రోజు మరుపురానిదని, తన సహచర విద్యార్థులు తన పట్ల కనబరిచిన అభిమానం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త బండ్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠం రాజు కొంకదూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత శ్రీ వసుధ డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ 1,00,116 రూపాయలు విరాళంను అందజేసినట్లు ఆలయ అధికారులు ఆదివారం తెలిపారు. గుంటూరు వాస్తవ్యులు. శ్రీ వసుధ డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ యాజమాన్యంను ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి చిత్రపటంను తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే .సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తమాతో నిత్యం జాగ్రత్తగా ఉండాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది కాబట్టి మందులు వాడుకోవాలి. ప్రస్తుతం యూఎస్ లో 25 మిలియన్లకు పైగా ప్రజలు ఆస్తమాతో బాధపడుతున్నా రన్నారని అంతర్జాతీయ సర్వేలు, లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. దగ్గు, ఆయాసం, ఛాతి పట్టివేయటం, చలికాలంలో చిన్నపాటి నస రావడం అస్తమాకు ప్రారంభ దశగా మనం అందరం పరిగణించాల్సి ఉంటుంది. ఆస్తమాలో బయట ఉండే చల్లదనానికి మన ఎయిర్ వే రియాక్షన్ ఉంటుందని, మన ఎయిర్ వే వాతావరణం వల్ల ఆపోజిట్ గా పనిచేస్తుందని దీనివల్ల ఎయిర్ వే డిజార్డర్ అవుతుందని వివరించారు.

**బయటి ఆహార పదార్ధాలతో తస్మాత్ జాగ్రత్త...**

బయటి ఉండే చల్లదనం వలన, బయట దొరికే ఆహార పదార్థాలు పడకపోవడం వలన, కూల్ డ్రింక్స్, కూలింగ్ వాటర్ తీసుకోవడం వలన ఎయిర్ వే రియాక్షన్ గురై శ్వాస గొట్టాలు అనేవి పెద్దవిగా ఉబ్బెత్తుగా అవటం వలన ఊపిరితిత్తుల ఫంక్షనింగ్ మారుతుంది. ఊపిరితిత్తుల పద్ధతి కొంచెం మారటం, శ్వాస గొట్టాలు ఎయిర్వే రియాక్షన్ వల్ల నస వస్తుంది. దీనిని డ్రై కాఫ్ అని పిలుస్తారు. అలాగే గొంతు బిగుసుకు పోవడం వల్ల శ్వాస గొట్టాలు (చాతి) పట్టివేసినట్లు ఉండటం.. ఇవన్నీ ఊపిరితిత్తులకు సంబంధించిన లక్షణాలు. ఈ లక్షణాలను మనం నిర్ధారించుకోవాలంటే ఊపిరితిత్తుల డాక్టర్ ను సాధారణంగా ఎక్స్ రే తీస్తారు. అలాగే ఎలర్జీ టెస్ట్ లు, రొటీన్ టెస్టులు , సి బి పి, లివర్ ఫంక్షన్, కిడ్నీ ఫంక్షన్ టెస్టు చేస్తారు. అలర్జీకి సంబంధించిన ప్రత్యేకమైన కొన్ని టెస్టులు ఎలర్జీ లెవెల్స్ చూసుకోవడం కోసం ఐజిఈ టెస్ట్ చేసి అలర్జీ ఎంతవరకు ఉంది అనేది తెలుసుకుంటారు. అలాగే పలమనరీ టెస్ట్ కూడా చేస్తారు. పలమనరీ ఫంక్షన్ టెస్ట్ వలన ఊపిరితిత్తుల సామర్థ్యం ఎంత ఉంది అనేది తెలుస్తుంది. ఊపిరితిత్తుల టెస్ట్ కు కామన్ గా నోబులైజేషన్ పెట్టి టెస్ట్ చేయటం జరుగుతుంది. నోబులైజేషన్ ఇచ్చిన తర్వాత ఎలా ఉంది మన ఎయిర్ వేస్ (సన్నగా ఉన్న శ్వాసగొట్టాలు) పెద్దగా ఉండటం, ఓపెన్ అవటం ఉంటుందన్నారు. దానివల్ల అంటే ఎయిర్ వే డిసార్డర్ కామన్ గా అస్తమా అనేది హైపర్ సెన్సిటివ్ డిజార్డర్ మారుతుంది అన్నారు. కామన్ గా హైపర్ సెన్సిటివ్ అంటే మనకు వచ్చే ఎక్స్టర్నల్ వచ్చే ఎయిర్ వే స్ రియాక్షన్ కాబట్టి అది రివర్స్ వ్యాధి. ఆ ఫ్యాక్టర్ ని మనం తీసేస్తే వ్యాధి అనేది తగ్గిపోతుందన్నారు.

**కూల్ డ్రింక్స్, కూలింగ్ వాటర్‌కు దూరంగా ఉండండి..**

హైపర్ సెన్సిటివ్ డిజార్డర్ నివారణకు కూల్ డ్రింక్స్ కు, కూలింగ్ వాటర్ దూరంగా ఉండటం, పొలంలో పనిచేసే వారు దుమ్ము దూళి బారిన పడకుండా చూసుకుంటే ఆస్తమా అనేది తగ్గుముఖం పడుతుందని తెలిపారు. పలమనరీ టెస్ట్ ఏదైతే చేస్తామో ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తెలుసుకోవడం కోసం చేసేది. దాంట్లో మేము ఎఫ్ ఈ 1, ఎఫ్ ఈ సి, పి ఈ ఎఫ్ ఆర్ రేషియోలో చూసుకొని వైద్యం చేస్తామన్నారు. ముఖ్యంగా ఆస్తమాకు సంబంధించిన పలమనేరి టెస్ట్, దానికి సంబంధించిన నిర్ధారణ టెస్టులు చేసుకుని వైద్యం నిర్వహిస్తామని డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

**ఆరోగ్య శ్రీ నిబంధనల మేరకు అన్ని రోగాలకు ఆపరేషన్లు...**

ఆరోగ్యశ్రీ నిబంధనల మేరకు అన్ని రకాల రోగాలకు ఇక్కడ వైద్య సేవ అందించబడతాయి. కొన్ని హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ సేవలు ఉన్నప్పటికీ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నరన్న ఆరోపణలు అక్కడక్కడ వినిపిస్తున్నాయి. మా హాస్పిటల్‌లో పూర్తి పారదర్శకతతో ఆరోగ్యశ్రీ నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో ఉచితంగానే వైద్య సదుపాయం అందించడం జరుగుతుంది. అదనంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అందరం ప్రభుత్వం ఖర్చు పెట్టే నిధుల వివరాలు, నిబంధ నలు తెలుసుకోవాలి. ఆరోగ్యశ్రీ సేవల వివరాలు తెలుసుకుని మసలుకుంటే మంచిది. ఏ మాత్రం ఆ జాగ్రత్తగా ఉన్నా.. ఆరోగ్యశ్రీ సేవల వివరాలు తెలుసుకోకపోతే అంతిమంగా బాధపడాల్సి ఉంటుంది.

**అతి తక్కువ ఫీజులతోనే మెరుగైన వైద్యానికి కేరఫ్ శ్రీ అంజలీ హాస్పిటల్..**

వైద్యం వ్యాపారంగా మారిన పరిస్థితుల్లో అది కొద్ది మంది మాత్రమే వైద్యో నారాయణో హరి అన్న చందాన పనిచేస్తున్నారు. అనారోగ్యంతో వస్తే ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని ప్రచారం జరుగుతున్న నేటి కాలమాన పరిస్థితులలో వైద్యం ద్వారా సేవ చేయాలనే తలంపుతో గుంటూరు నగరానికి నడిబొడ్డున గుంటూరువారి తోట 7 వ లైనులో శ్రీ అంజలి హాస్పిటల్ ను నెలకొల్పి అతి తక్కువ ఫీజులతోనే వైద్య పరీక్షలు చేస్తున్నామన్నారు. అతి తక్కువ ఖర్చుతోనే ఆపరేషన్ లు విజయవంతంగా ముగించి పెషేంట్ లను ఇంటికి సంతోషగా పంపిస్తున్నామన్నారు. ఇలా చెప్పకుంటూ పోతే అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉచిత మిడిల్ క్యాంపులో నిర్వహిస్తూ వారి వంతుగా సమాజానికి కొంత ఇవ్వాలన్న దృఢ సంకల్పంతో సేవ భావం తోనే ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఇటువంటి సేవా భావంతో పని చేసే వైద్యులను వెలుగులోకి తీసుకురావాలని సంకల్పంతో నేటి దినపత్రిక సూర్య పనిచేస్తుందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

## జీఎంసీ మేయర్ ఎన్నిక నామ మాత్రమేనా...!?

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలో 57 మంది కార్పొరేటర్లు ఉండగా ఒక కార్పొరేటర్ మరణించడంతో ఆ సీటు ఖాళీ అయింది. ప్రస్తుతం 56మంది కార్పొరేటర్లను మాత్రమే పరిగణలోకి తీసుకోవాల్సి వస్తోంది.

**టిడిపి 34.. వైసీపీ 28.. ఓట్లతో మేయర్ ఎన్నికల్లో**

కూటమి తరపున మేయర్ అభ్యర్థిగా నెల క్రితమే టీడీపీ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర (నాని) అభ్యర్థిత్వాన్ని ని ర్ధారిస్తూ టీడీపీ, జనసేన జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గాదె వెంకటేశ్వరరావులు పార్టీలోని కార్పొరేటర్ లను ఎన్నికలకు సమయత్తం చేశారు. శనివారం నాడే బీ ఫారం అందజేశారు. దీంతో ఆయన కూటమికి చెందిన కార్పొరేటర్లతో క్యాంపునకు వెళ్లారు. వైసీపీ పక్షాన 27 మంది కార్పొరేటర్లు ఉండగా వారిలో ఒకరైన మాజీ మేయర్ కావటి మనో హర్ నాయుడు ఎన్నికల్లో పాల్గొన బోవట్లేదని ప్రచారంలో ఉంది. ఈ పరిస్థితుల్లో కార్పొరేటర్లు 26, ఎమ్మెల్సీలు ఇద్దరు కలిస్తే వైసీపీ బలం 28 అవుతుంది. ఇక టీడీపీ తరపున 23 మంది, జనసేన తరపున ఆరుగురు కార్పొరేటర్లు ఉన్నారు. వీరికి అదనంగా ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్సీ కలిస్తే కూటమి బలం 34 అవుతుంది. ఈ ప్రాతిపది కన ఎన్నిక జరిగితే కూటమి అభ్యర్థి ఆరు ఓట్ల తేడాతో విజయం సాధించే అవకాశం ఉంది.

**మేయర్ సీటు టిడిపి అభ్యర్థి నాని (కోవెలమూడి రవీంద్ర)దే..**

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి మేయర్ సీటు గెలవడం సునాయాసమే అయినప్పటికీ రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఉంది. మేయర్ అభ్యర్థి కోసం జరిగే ఎన్నికలలో ఓడి నా బరిలోకి దిగాలని వైసీపీ అధిష్టానం వారి పార్టీ కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేసింది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కూడా గెలుపే లక్ష్యంగా రాజకీయ సమీకరణాలను సమీకరిస్తుంది. దీంతో క్యాంపు రాజకీయాలకు ప్రాధాన్యత ఏర్పడింది. వైసీపీ నేతలు తమ కార్పొరేటర్లను గన్నవరం సమీపంలోని ఓ ఫామ్ హౌస్ కు తరలించినట్లు తెలిసింది. అలాగే కూటమి నేతలు కూడా కార్పొరేటర్లను క్యాంపుకు తరలించినట్లుగా సమాచారం. సోమవారం ఉదయం నేరుగా నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చి ఎన్ని కలో పాల్గొనేలా ఆయా పార్టీల నేతలు కార్యా చరణ రూపొందించారు. కాగా వైసీపీ మేయర్ అభ్యర్థి విషయమై ముఖ్య నేతలు తర్జన భర్జన పడిన అనంతరం 30వ డివిజన్ కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డిని బరిలోకి దించింది. ఆయనపై హత్యాయ త్నం వంటి కేసులు ఉన్నాయని తెలిసి 36వ డివిజన్ కార్పొ రేటర్ ఉడుముల లక్ష్మీ ని కూడా సిద్ధంగా ఉంచినట్లు విశ్వసినీయ సమాచారం.

**వైసీపీ అభ్యర్థి నామినేషన్ ఈ రోజే...**

కృష్ణ, గుంటూరు జిల్లాలలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న గుంటూరు నగరపాల సంస్థ మేయర్ ఎన్నికలో గెలవడం కోసం అధికార పార్టీ అన్ని రకాల ఎత్తుగడలను అమలు చేస్తోంది. ఓవైపు కేంద్రమంత్రి,, మరోవైపు ఒక ఎమ్మెల్సీ, ఇంకోవైపు ముగ్గురు ఎమ్మెల్యేలు వీరందరూ కలిసి మేయర్ సిటీ గెలుపు కోసం అహరహం శ్రమిస్తున్నారు. జిఎంసిలో అత్యధిక మంది కార్పొరేటర్లు పవర్ లో ఉన్న పార్టీ అయినా కూటమికి మద్దతుగా నిలుస్తున్నప్పటికీ ఎక్కడో తెలియని చిన్న భయం వారిని వెంటాడుతోంది. ఇంకోవైపు వైసిపి నుండి మేయర్ అభ్యర్థిత్వానికి ఓ వ్యక్తి పేరు ఖరారు చేసినప్పటికీ వారిని ఇంకా నామినేషన్ దాఖలు చేయనీయ లేదు. తెలుగుదేశ అభ్యర్థి శనివారమే నామినేషన్ దాఖలు చేయగా వైసిపి అభ్యర్థి ఇద్దరు పేర్లను ఖరారు చేసి ఒక పేరు మాత్రమే బయటికి ప్రచారంలోకి తెచ్చింది. ఆ ఇద్దరిలో ఎవరి పేరును ఖరారు చేసి సోమవారం నామినేషన్ వేయించ నుందో వేచి చూడాల్సిందే. నామినేషన్ దాఖలు చేసిన అనంతరమే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంది. సోమవారం మధ్యాహ్నం లోపే మేయర్ సీట్లో కూర్చొనేదెవరో తేలిపోనుంది. ఈ కాస్త దానికే కేంద్ర మంత్రి, పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు స్థానిక పార్టీ పెద్దలు, పార్టీ జిల్లా అధ్యక్షులతో కలిసి జీఎంసీలో రాజకీయం చేస్తున్నారు.

## నేడే జీఎంసీ మేయర్ ఎన్నిక..


(మొదటి పేజీ తరువాయి)

కేడింగ్, బందోబస్త్ చర్యలు జిఎంసి, పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలని ప్రిసైడింగ్ అధికారి తెలిపారు. మేయర్ ఎన్నికకు సంబంధించి టిడిపి, వైఎస్ఆర్సీపి విప్ లు జారీ చేసి, అందుకు సంబంధించిన పత్రాలను ప్రిసైడింగ్ అధికారికి జిల్లా కలెక్టరేట్ లో అందించారు. అలాగే టిడిపి మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్రని ప్రతిపాదిస్తూ టిడిపి అధిష్టానం ఇచ్చిన ఫారం-బి ని కూడా పిసైడింగ్ అధికారికి అందించారు.

## మే 2న కోడెల కార్యాలయంలో రక్తదాన శిబిరం

**కోడెల 77వ జయంతి సందర్భంగా నిర్వహణ**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మే 2 వ తేదీ డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారి 77 వ జయంతి ని పురస్కరించుకుని , రాజాగారి కోట డాక్టర్ కోడెల కార్యాలయం నందు ఉదయం 9 గంటలకు,ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం , రక్తదాన శిబిరం జరుగును, కావున ఆత్మీయులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

## - ఉప్పు మస్తాన్రావు చిత్రపటానికి నివాళులర్పించిన జర్నలిస్టులు, నాయకులు



వినుకొండ మేజర్ న్యూస్:– జర్నలిస్ట్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వినుకొండ నియోజకవర్గం జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ స్వర్గీయ ఉప్పు మస్తాన్రావు నాలుగో వర్ధంతి సభ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివారం నిర్వహించారు. వినుకొండ జర్నలిస్టులు, నాయకులు, అభిమానులు మస్తాన్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరోనా సమయంలో విధులు నిర్వహిస్తూ కరోనా బారిన పడి జర్నలిస్టు మస్తాన్రావు మృతి చెందడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరోనా సమయంలో జర్నలిస్టులో విధులు నిర్వహిస్తూ కరోనా బారిన పడి మరణించడం జరిగిందన్నారు. కరోనాతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలను నాటి ప్రభుత్వం ఆదుకుంటామని హామీ ఇచ్చి మరిచిందన్నారు. కరోనా బారిన పడి మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరోనా బారిన పడి మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టులు రాజవరపు ప్రకాష్ రావు, లగడపాటి వెంకట్రావు, యార్లగడ్డ ఆజాద్, గంట కోటేశ్వరరావు, దేవి శెట్టి కోటేశ్వరరావు, పగడాల లక్ష్మీనారాయణ, భీమిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు పివి. సురేష్ బాబు, ఆర్, శ్రీనివాసరావు, గంధం కోటేశ్వరరావు, రావుల నాగమల్లేశ్వరరావు, మల్లెల ప్రసాదు, పొట్లపాడు సాయిబాబా, అడపాల వెంకటేశ్వర్లు, కోకా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె శిబిరంలో ప్రార్థన చేసి నిరసన తెలుపుతున్న కార్మికులు



**నరసరావుపేట మేజర్ న్యూస్:**
39వ రోజుకు కార్మికుల నిరసన తమ సమస్యల పరిష్కారం కోసం న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 39వ రోజుకు చేరుకుంది. తమ మొర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆలకించాలని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె శిబిరంలోనే మోకరిల్లి వారి మనసు మారాలని చర్చలకు పోకుండా సమ్మె శిబిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## పాఠశాలలు పునః ప్రారంభించే నాటికే అందరికీ పాఠ్యపుస్తకాలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :**
రానున్న విద్యా విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రం నుండి మండలాలకు చేర్చే కార్యక్రమం జిల్లా విద్యాశాఖాధికారి సి. వి. రేణుక నేడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు విద్యార్థులందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని అందులో భాగంగా నేడు జిల్లా కేంద్రం నుండి మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. ఉమ్మడి జిల్లా మొత్తము 57 మండలాలకు ముందుగానే మే 15 లోపు అన్ని మండల కేంద్రాలకు పాఠ్య పుస్తకములు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు సరఫరా చేయుటకు కార్యాచరణ రూపొందించడం మైనదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్ వజ్రబాబు, గుంటూరు మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ ఖుద్దూస్, ఉర్దూ డి.ఐ, ఎం.డి. ఖాసిం జిల్లా పాఠ్యపుస్తకాల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విప్లవ రాజకీయాలకు తన జీవితం అంకితం చేసిన మహనీయుడు దాసరి

### ▶▶ పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల




**పెదకాకాని,మేజర్ న్యూస్:–**
భారత కమ్యూనిస్టు పార్టీ యోధుడు దాసరి నాగభూషణరావు 17వ, వర్ధంతి సందర్భంగా ఆదివారం పెదకాకాని సిపిఐ ఆధ్వర్యంలో దాసరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ దాసరి గారు కళాశాలలో చదువుకునే రోజుల్లోనే ఏఐఎస్ఎఫ్ లో పనిచేస్తూ మార్కిస్టు సిద్ధాంతాలకు ప్రభావితుడై విప్లవ రాజకీయాలకు తన జీవితం అంకితం చేశారన్నారు అంచలంచెలుగా ఎదిగి రాజ్యసభ సభ్యుడు గాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై పార్టీకి రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలందించిన మహాగనుడని కొనియాడారు. 1997లో తన రెండెకరాల భూమిని రాష్ట్ర సిపిఐ సమితికి ఒక ఎకరం భూమిని చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్కు ఒక ఎకరం భూమిని చెందే విధంగా వీలు నామా వ్రాసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీను,రామిశెట్టి శ్రీనివాసరావు,ఆదినారాయణ, కోటేశ్వరరావు,ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## చల్లా హనుమంతరావుకు శ్రద్ధాంజలి



**నరసరావుపేట, మేజర్ న్యూస్:**
రొంపిచర్ల మండలం రొంపిచర్ల గ్రామంలో నెల్లూరి కోటేశ్వరరావు, రొంపిచర్ల మండలం గుడిపాడు గ్రామంలో చల్లా హనుమంతరావు అకాల మరణానికి చింతిస్తూ వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నర్సరావుపేట నియోజకవర్గం శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు , మండల నాయకులు, కార్యకర్తలు కూడా వున్నారు

# డి.ఎస్.సి పై అభ్యర్థుల అభ్యంతరాలను పరిష్కరించాలి




**గుంటూరు మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం ప్రకటించిన డి.ఎస్.సిలో అభ్యర్థులు తెలుపుతున్న వయో పరిమితి పెంపు, పరీక్షకు 90 రోజుల సమయం కావాలని, ఒకే జిల్లాకు ఒకే పేపర్ వంటి అభ్యంతరాలను పరిష్కరించాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న కోరారు. ఆదివారం 2/7 బ్రాడీపేటలోని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జి.రామన్న మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి డి.ఎస్.సి ప్రకటించాలని చేసినా ఆందోళన ఫలితంగా డి.ఎస్.సి ప్రకటించడం అభినందనీయం అయినప్పటికీ నోటిఫికేషన్పై అభ్యర్థులు ప్రధానంగా తెలుపుతున్న నాలుగు అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలు విధాలుగా ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు అండగా నిలబడుతున్నామన్నారు. 42 సం?రాలు వయోపరిమితి విధించారు. గత 7సం?రాల నుండి నోటిఫికేషన్ లేకపోవడంతో దీనిని 47 సం?రాలకు చేయాలని, పరీక్ష ప్రిపేర్ అవటానికి 46 రోజులు సరిపోదని, కనీసం 90 రోజులు సమయ పాలన కావాలని, డిగ్రి క్యాలిఫికేషన్ 40 శాతంగా, ఒకే జిల్లాకు ఒకే పేపర్ ఉండాలనే అభ్యంతరాలను చెబుతున్నారన్నారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ డి.ఎస్.సి గురించి ఎప్పుడు అడిగినా ఎటువంటి వివాదాలకు తావులేకుండా నోటిఫికేషన్ ఇస్తామని చెబుతూ వచ్చారు. అచరణలో లక్షలాది మంది అభ్యర్థులను డి.ఎస్.సి పరీక్షకు దూరం చేసే విధానాలను రూపొందించారు. ఎప్పుడు లేని మార్క్ పర్సంటేజ్ని తీసుకువచ్చారు. ఇప్పటి వరకు అభ్యర్థులు చెబుతున్న అభ్యంతరాలపై మాట్లాడకపోవడం చూస్తే డి.ఎస్.సి నోటిఫికేషన్పై వారి చిత్తశుద్ధి అర్థమవుతున్నది. ఇప్పటికైనా మంత్రిగారు స్పందించి వారి అభ్యంతరాలను పరిష్కరించా లని కోరారు. డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇప్పటికి వరకు అభ్యర్థులను రోడ్లమీదకు రాకుండా ఉండే విధంగా నోటిఫికేషన్స్ ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ కావాలని, వచ్చినతర్వాత పలు రకాల సమస్యలు పరిష్కరించాలని నిరంతరం ఆందోళన చేయాల్సిన పరిస్థితి ప్రభుత్వాలు కల్పిస్తున్నా యన్నారు. ఎంతో వ్యవప్రయాసా లకూర్చి చదువుకున్న అభ్యర్థులకు వయస్సు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని, నోటిఫికేషన్కోసం ఎదురుచూస్తూ ఆర్థిక పరిస్థితుల వల్ల కోచింగ్లకు దూరంగా వున్న వారికి ఇప్పుడు ప్రిపేర్ అవ్వాలి అంటే కనీసం 90 రోజులు సమయం కావాల్సి వున్నదన్నారు. ఎన్నికల హామీ ప్రకారం ఇవ్వాలి కాబట్టి డి.ఎస్.సి నోటిఫికేషన్ ఇచ్చాము " ఇక మీ చావు మీరు చావండి" అన్న చందగా ప్రభుత్వ వైఖరి ఉన్నది. అభ్యర్థుల అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే వారితో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా నాయకులు పి.భార్గవ్, పి.బాషా, ఎమ్. ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



అమరావతి ఐకాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐకాన్ క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. అపార్ట్మెంట్లోని వివిధ విభాగాల్లో ఉన్న వారందరూ తొమ్మిది గంటలకి ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్నారు. తమ తమ రోగాలకు సంబంధించి ఏర్పాటు చేసిన వైద్య విభాగాల వద్దకు వెళ్లి డాక్టర్ల ద్వారా వైద్య సహాయం అందుకున్నారు. విజయవాడ బందర్ రోడ్ స్రవంతి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ శ్రీనివాస్, డాక్టర్ రవికుమార్ మరియు పెద్ద ఎత్తున వైద్య బృందం, వైద్య సిబ్బంది రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 300 మంది ఈ వైద్య శిబిరం లో వైద్య సేవలు పొందారు. ఎముకలు, కీళ్లు, వెన్నుపూస సమస్యలు, స్త్రీ ప్రసూతి, లాప్రోస్కోపీ, బిపి, షుగరు, థైరాయిడ్, జనరల్ వైద్య సేవలు, గుండె సమస్యలు, చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ రకాల రోగాలకు సంబంధించి వైద్య శిబిరంలో రోగులు ఉచితంగా వైద్యం అందుకున్నారు. ఈసీజీ, ఏకో, కంటి శుక్లాల పరీక్షలు, రక్త పరీక్షలు, ఎముకల సాంద్రత పరీక్ష ( బిఎండి ) పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఐకాన్ ప్రెసిడెంట్ ఎం వినోద్ కుమార్, సెక్రెటరీ ఎస్ కే రియాజ్ భాషా, ట్రెజరర్ యు రాజశేఖర్, విక్రమ్, ప్రకాష్, రమేష్, వి స్వాములు, కే లక్ష్మీ వెంకటరత్నం, ఐకాన్ సభ్యులు పాల్గొన్నారు

# రాహు కేతు పూజలకు పోటెత్తిన భక్తులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :-**

అమావాస్య ఆదివారము సందర్భంగా ఆలయంలో రాహు కేతు పూజలు భక్తులు అధిక సంఖ్యలో జరిపించుకున్నారు. ఉ.గం.4ల నుంచి సాయంత్రం రాహుకాల సమయం గం.4:30 వరకు 1509 టికెట్లు భక్తులకు విక్రయించినట్లు ఆలయ ఉపకమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. రాహు కేతు పూజల ద్వారా ఆదివారం రూ. 7,54,500/-లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా దేవస్థాన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినారు. రాహు కేతు పూజలు ఇతర సేవలు కలిపి రూ. 9,10,000/-లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

# ఉగ్రవాదుల దాడికి నిరసనగా మానవహారం, జనసేన పార్టీ కొంజేటి నాగశ్రీను రాయల్






**వినుకొండ, మేజర్ న్యూస్**

వినుకొండ పట్టణంలో జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కే. పవన్ కళ్యాణ్ ఆదేశాలుమేరకు వినుకొండ పట్టణం లో గల శివయ్య స్తూపం సెంటర్ వద్ద వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ క్యాండిల్ ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జివి ఆంజనేయులు ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ రెడ్డిహాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, బిజెపి ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివశక్తి ద్వారా రాజకీయాలు, కులమతాలకు అతీతంగా సేవలు: చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్:**

శివశక్తి ఫౌండేషన్ కంటి శుక్లాల వైద్య శిబిరానికి విశేష స్పందన తమ కుటుంబ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న శివశక్తి ఫౌండేషన్ ద్వారా రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. భవిష్యత్తులోనూ ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ లీలావతి సేవా కార్యక్రమాలు విస్తరించాలని ప్రణాళిక రూపొందించారన్నారు. సెంటు భూమి, ఇల్లు లేని ఎస్టీలకు శివశక్తి ఫౌండేషన్ సేవలందిస్తుందని అన్నారు. వినుకొండ గంగినేని కల్యాణ మండపంలో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్, పెదకాకానిలోని శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శుక్లాల వైద్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఇక్కడ పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసిన వారికి శంకర కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్విప్ జీవీ ఆంజనే యులు ఇప్పటి వరకు తమ ఫౌండేషన్ ద్వారా 40 వేలమందికిపైగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించా మన్నారు. ఇకపైనా కూడా ఈ శిబిరాలు పెద్దఎత్తున నిర్వహిస్తామ న్నారు. శుక్లాల శస్త్రచికిత్సతో పాటు కంటి పొరలు తొలగించే చికిత్సలు చేయిస్తామన్నారు. 1998లో సేవా భావంతో జన్మభూమి రుణం తీర్చుకుందామని ఈ సేవా కార్యక్రమాలను మొదలు పెట్టినట్లు తెలిపారు. అలానే పేదరకంలో ఉండి ప్రతిభ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నత విద్య, సివిల్స్, గ్రూపు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు కూడా శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం, ప్రోత్సాహకం అందిస్తామన్నారు. మనప్రాంతం నుంచి ఎక్కువమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, గ్రూప్-1 అధికారులుగా దేశవ్యాప్తంగా సేవలు అందించే స్థాయికి వినుకొండ, పల్నాడు నుంచి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలో ఉన్న అన్నింటికీ వినుకొండలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మిత్రులందరి సహకారంతో మంచినీటి పథకానికి నిధులు తీసుకొస్తామని, వినుకొండ పట్టణంలో ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీళ్లు ఇస్తామన్నారు. కొత్త పైప్లైన్లు వేయిస్తామని, నాగార్జునసాగర్ నీటిని ఎన్నెస్పీ కాల్వ నుంచి అండర్ గ్రౌండ్ పైప్లైన్ వేసి కలుషితం లేకుండా మూడు చెరువులను అనుసంధానంతో పెద్దచెరువు చేసి 365 రోజులు నీళ్లిచ్చే విధంగా భవిష్యత్తులో శాశ్వత మంచినీటి పథకం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాల వలన రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కార్పొరేషన్ల రుణాలు ఇవ్వకుండా నిలిపివేశారని, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు కూడా వేయలేదని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ఏమయ్యాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ఇవ్వబోతుందని, అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, పివి సురేష్ బాబు, గంగినేని రాఘవ, దాసరి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు శంకర కంటి ఆస్పత్రి వైద్యులు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వైద్యులు, ఆర్.ఎం.పి డాక్టర్లు, అధికారులు,, శివశక్తి ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు మహర్దశ

## - తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మత్స్యకారులకు మహర్దశ వచ్చిందని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు.ఆదివారం సాయంత్రం తాడేపల్లిటీడీపీ కార్యాలయంలో మత్స్యకార నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే సీఎం చంద్రబాబు నాయుడు మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇచ్చే రూ.10 వేల భరోసాను రూ.20 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. సుమారు లక్ష ముప్పై వేల మత్స్యకార కుటుంబాలకు న్యాయం చేశారని అన్నారు. మత్స్యకారులు పడే బాధలను, కష్టాలను గుర్తించి ఆర్థిక సహాయం అందించటం పట్ల మత్స్యకారులు ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.300 కోట్లు మత్స్యకారులకు ఖర్చు పెట్టామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 40 ఏళ్ళు గా నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఎప్పుడూ జరగని విధంగా ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ మొదటి విడతలో 3 వేల ఇళ్ల పట్టాలను పేదలకు బట్టలు పెట్టి మరి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓలేటి రాము, సైకం నీలిమాదేవి, కొక్కిలిగడ్డ ప్రభావతి, కొక్కిలిగడ్డ సుబ్బారావు, లంకె సూర్యం, సైకం సాంబయ్య, నాగిడి శ్యామ్, సి హెచ్ రాంబాబు, మోకా చంద్రబాబు, గాడి సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోవాలి : ఏంఈవో

**నూజెండ్ల మేజర్ న్యూస్:-**

మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 2025 -26 విద్యా సంవత్సరంలో ఉచిత విద్యను అభ్యసించడానికి ,ఒకటవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్టు మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర తెలిపారు.ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్121 (%జ%) ప్రకారం ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు దారిద్ర రేఖకు దిగువుగా ఉన్న పిల్లలను ఉచితంగా చేర్చుకోవాల్సి ఉంది. దీనిలో



షెడ్యూల్ కులాలు 10 శాతం, షెడ్యూల్ తెగలు 4 శాతం,బలహీన వర్గాలు మైనార్టీలు 6 శాతం, అనాధలు విభిన్న ప్రతిభావంతులు, HIV బాధితుల పిల్లలకు 5 శాతం ప్రైవేటు పాఠశాలలో విద్య అభ్యసించడానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు, ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ, రేషన్ కార్డ్, పాస్పోర్ట్ ఫోటో తో ఏప్రిల్ 28 నుండి మే15 తేదీ లోపు, సమీపంలోని సచివాలయాలు, నెట్ సెంటర్లు,మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆన్లైన్ ద్వారా cse.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు.

స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న పాఠశాలలో ప్రవేశానికి విద్యార్థులు జూన్ 2, 2019 నుండి మే 31 ,2020 మధ్య జన్మించి 5 సంవత్సరాలు ఉండాలి అని తెలిపారు.

# అసత్య ఆరోపణలకు పేటెంట్, కేరాఫ్ అడ్రెస్ వైకాపా, జగన్: చీఫ్ విప్ జీవీ

**- యువతకు ఉద్యోగాలిచ్చే కంపెనీలకు భూములిస్తే తప్పేంటి: జీవీ ఆంజనేయులు - మాజీ బొల్లా ఆరోపణలపైనా తీవ్రంగా స్పందించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**వినుకొండ , మేజర్ న్యూస్:**

లక్షలమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించే సంస్థలకు తక్కువధరకు భూకేటాయింపులు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అసత్య ఆరోపణలకు పేటెంట్, కేరాఫ్ అడ్రెస్ జగన్ అంటూ మం డి పడ్డారాయన. ఆదివారం వినుకొండ పట్టణంలో ఈ మేరకు ప్రెస్‌మీట్ నిర్వహించారు చీఫ్ విప్ జీవీ. రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చాలన్న ప్రయత్నాలు చూసి ఓర్వలేకనే ఇలాంటి దిగజారుడు ప్రచారాలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



**ప్రధాని మోదీ సభకు వేలాదిమందితో హాజరు**

2వ తేదీన ప్రధాని మోదీ అమరావతి రానున్నారు. లక్షల కోట్ల అభి వృద్ధి పనులకు శ్రీకారం చుట్ట బోతున్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వంటి అతిరథ మహారథులతో గొప్ప కార్యక్రమం జరగబోతోంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఈ కార్యక్రమానికి హాజరవు కాబోతున్నాం. వినుకొండ నియోజకవర్గం, పల్నాడు జిల్లా నుంచి వేలాదిమందిగా తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. లక్షల మందిలో ప్రధానమంత్రి సభ విజయవంతం చేయబోతు న్నాం. అభివృద్ధి కార్యక్రమాలు నిర్ణీత సమయంలో గా పూర్తి కానున్నాయి. ప్రపంచంలోనే వినూత్నంగా చంద్రబాబు తీర్చిదిద్దబోతున్నారు.

**99పైసలకే భూకేటాయింపులు పచ్చి అబద్ధం**

విశాఖ కేంద్రగా టీసీఎస్ ద్వారానే రూ. 1370కోట్ల పెట్టుబడులు, 12వేలమందికి ఉద్యోగాలు రాబోతున్నాయన్న చీఫ్‌విప్ జీవీ ఉరుసు కంపెనీకి 99పైసలకే భూకేటాయింపులన్న వైకాపా విమర్శల్ని ఖండించారు. రూ. 50లక్షల చొప్పున 56 ఎకరాలు, రూ. కోటి చొప్పున 3.5 ఎకరా లు ఇచ్చిన వాస్తవాలు దాచి జగన్ అండ్ కో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఇదే జగన్ వైకాపా అయిదేళ్ల పాలనలో కొత్త పరిశ్రమలు ఎందుకు రాలేదో, ఉన్న పరిశ్రమలు ఎందుకు పారిపోయాయో కూడా చెప్పాలని నిలదీశారు.

**జగన్ అంటే నాకేంటి... చంద్రబాబు అంటే ప్రజలకేంటి**

గత తెలుగుదేశం ప్రభుత్వంలో తలపెట్టిన లూలూ, టెంపుల్‌టన్, అమర్‌రాజా విస్తరణలు జగన్ వచ్చాక ఎందుకు ఆగిపోయాయో ఎవరికి తెలియదని ఎద్దేవా చేశారు చీఫ్‌విప్ జీవీ. జగన్ దోపిడీ వేధింపులు, అరాచకాలు, లంచాలకు తాళలేకనే అవన్నీ తరలిపోయాయన్నారు. పెట్టుబడులు పెడతామంటే నాకేంటని అడిగే జగన్‌కు, ఆ పరిశ్రమలు వస్తే ఎంతమందికి ఉపాధి వస్తుందని ఆలోచించే చంద్రబాబుకు పోలిక ఎక్కడని చురకలు వేశారు. ఆ పరిస్థితిని మార్చి గడువు పెట్టి మరీ ఉపాధినిచ్చే సంస్థలకు భూ కేటాయింపులు చేస్తే దానిని కూడా రాజకీయం చేయడం శోచనీ యమన్నారు.

**మద్యం కుంభకోణం బడాబాసులు జైలుకే**

వైకాపా ఆరోపణలకు కౌంటర్లో భాగంగా మద్యం కుంభకోణంపైనా ఘాటుగా స్పందించారు చీఫ్‌వి ప్ జీవీ. సజ్జల శ్రీధర్ రెడ్డి, రాజ్ కసిరెడ్డిని పట్టుకుంటే జగన్ మద్యం కుంభకోణం వాస్తవాలన్నీ వెలుగులో కి వస్తున్నాయన్నారు. దిల్లీలో జరిగిన దానికంటే ఏపీలో 10రెట్ల పెద్దదిగా జగన్ ఏలు బడిలో ఆంధ్రప్రదేశ్‌లో మద్యం అక్రమాలు జరిగాయన్నారు. వారి దోపిడీ కోసమే పెద్దబ్రాండ్లను రాకుండా చేసి మరీ వేల కోట్లు కమీషన్లుగా దండుకున్నారన్నారు. ఆ ముసుగులో లక్షల కోట్లు దోచుకున్నందుకు మూల్యం చెల్లించక తప్పదు. ఈ వెనక ఉన్న వారందరు ఆధారాలతో సహా బయటకు రావడం, జైలుకు పోవడం ఖాయన్నారు.

**దాడులపై బొల్లా రివర్స్ ప్రచారాలు**

కూటమి ప్రభుత్వంపై, తనపై వ్యక్తిగతంగా బురద జల్లాలని చూస్తున్నారంటూ స్థానిక మాజీ ఎమ్మె ల్యే బొల్లా బ్రహ్మనాయుడిపైనా ఈ సందర్భంగా విరుచుకుపడ్డారు చీఫ్‌విప్ జీవీ. కొచ్చెర్ల లో జనసేన వారిపై దాడి జరిగితే రివర్స్‌లో ప్రచారం చేస్తున్నారన్నారని, బొల్లాపల్లి, బొమ్మరాజు పల్లి తండాలో తెలుగుదేశం కార్యకర్తలపై దాడి జరిగింది, దెబ్బలు తగిలింది వాస్తవం కాదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో అవేం చెల్లవన్నారు. వర్గపోరాటాలు, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ఊరుకోబోమని, పోలీసులు ఉక్కుపాదంతో అణిచి వేస్తా రన్నారు. రౌడీయిజం, గూండాయిజం చేస్తే రౌడీషీట్లు కూడా తెరుస్తారని హెచ్చరించారు

**పేదల ఇళ్లస్థలాల పేరిట రూ.14కోట్లు దోచుకున్న బొల్లా**

వైకాపా అయిదేళ్లలో వినుకొండ నియోజకవర్గాన్ని పంచుకుని మరీ దోచుకున్న బొల్లా ముఠా పేదల ఇళ్లస్థలాలను కూడా వదల్లేదని, ఆ ఉసురు తగిలే మట్టిగొట్టుకుని పోయారన్నారు జీవీ. రేషన్ బియ్యం, మద్యంషాపుల్లో అడ్డగోలుగా దోపిడీ చేసింది కాక ఊరుకు 7 కి.మీ. ఆవల సొంత భూమినే అడ్డదారుల్లో పేదలకు అంటగట్టి రూ.14కోట్లు బొల్లా జేబుల్లో వేసుకున్నారని, అలాంటి వ్యక్తి మేక వన్నెపులిలా మాట్లాడడం తగదన్నారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చి తెస్తాను అన్న వంద పడకల ఆస్పత్రికి కనీసం నిధులు తేలేక శంకుస్థాపన కూడా చేయని దద్దమ్మలు తన గురించి మాట్లాడడం శోచనీయమన్నారు.

**ఒక్క రూపాయి అవినీతిని నిరూపించగలరా**

ఇదే సమయంలో తనపై, తమ కుటుంబంపై, తమ శివశక్తి ఫౌండేషన్‌పై మాజీ ఎమ్మెల్యే బొల్లా చేస్తున్న ఆరోపణల్లో ఒక్కదానిని నిరూపించగలరా? ఆధారాలు చూపగలరా అని సవాల్ విసిరా రు చీఫ్‌విప్ జీవీ. కూటమి ప్రభుత్వం వచ్చింది మొదలు గ్రామల్లో శాంతిభద్రతలు, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి పనిచేస్తుంటే బొల్లా మాత్రం పసలేని సోది మాటల చెబుతున్నారన్నారు. ప్రభుత్వ డిస్పెన్సరీలో మందులు అమ్ముకుంటున్నారని చేసిన ఆరోపణలపై ఒక్క ఆధారం చూపిస్తే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకోవడమే తమ విధానమన్నారు. ఇదే సమయంలో ఫ్యాక్షన్ గ్రామాల్లో శాంతికమిటీ వేసి, విశ్రాంత జడ్జిలతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పల్నాడు జిల్లా లో ఫ్యాక్షన్ అన్నది కంటికి కనిపించకుండా పోయేలా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, ఆయుబుఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

---

## వినుకొండ పదో తరగతి పరీక్ష ఫలితాలలో మన చాత్తాద వైష్ణవుల ఆణిముత్యాలు






**వినుకొండ, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లా స్థాయిలోగుర్తింపు తీసుకొచిన విప్పర్ల చాతుర్య కి పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సత్కరించిన సందర్భంగా.... అదేవిధంగా 500 కు పైన మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకువిద్యార్థులను ప్రోత్సహించే భాగంగా కోటప్పకొండ అన్నదాన సత్రం కమిటీ వారి ఆధ్వర్యంలోవిద్యార్థినీ విద్యార్థుల కు ఏనుగులు బజార్ రోడ్డు మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ వినుకొండ లో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. సరస్వతి వారసుని కన్న తల్లిదండ్రులని... ప్రతిభావంతులైన స్టూడెంట్స్ ని సంఘ పెద్దలు మేమెంటో , శాలువాలతో , సత్కరించడం జరిగింది , అన్నదాన సత్ర కమిటీ ఫౌండర్ బెల్లంకొండ ప్రసాద్, అధ్యక్షులు బి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్పి పరమేశ్వరరావు, అర్చకులు ఎలకర కొండలు, పి వాసు , సింహాచలం, బాబు , ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పునీత జోసెఫ్ చర్చికి మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో గ్రానైట్ అందజేత

**రూ.7 లక్షల విలువ చేసే గ్రానైట్‌ను అందజేయించిన మంత్రి నారా లోకేష్**


**మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన చర్చి ఫాదర్, సంఘు పెద్దలు**




**మంగళగిరి మేజర్ న్యూస్:**

మంగళగిరి మండలం చినకాకానిలో నూతనంగా నిర్మిస్తున్న పునీత జోసెఫ్ చర్చికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో గ్రానైట్ అందజేశారు. చర్చి ఫ్లోరింగ్ కు అవసరమైన రూ. 7 లక్షల విలువ చేసే గ్రానైట్‌ను తన సొంత నిధులతో కొనుగోలు చేయించి ఆదివారం స్థానిక నాయకులు ద్వారా చర్చి నిర్వాహకులకు అందజేయించారు. చర్చి నిర్మాణానికి గ్రానైట్ అందించాలని స్థానిక నాయకుల ద్వారా నిర్వాహకులు, సంఘు పెద్దలు మంత్రి నారా లోకేష్‌ను కోరగా స్పందించిన ఆయన రూ. 7 లక్షలు వెచ్చించి గ్రానైట్ ను పంపించారు. చర్చి నిర్వాహకులు, సంఘు పెద్దలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందే చర్చి నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారని ఆ మాట ప్రకారమే గ్రానైట్ అందజేసి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, యేసుప్రభు కృపాతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరిబాబు, ఉపాధ్యక్షులు పలగాని వెంకట నాగబాబు, పొన్నెకంటి సాంబశివరావు, నక్కా సాంబశివరావు, చాగర్లమూడి నరేంద్ర, ఆకురాత్రి సాంబశివరావు, పలగాని గంగాధర్ రావు, బొర్రా కిరణ్ కుమార్, కుక్కమళ్ళ శ్రీనివాసరావు, మల్లవరపు కోటేశ్వరావు, మల్లవరపు చినబాబు, ఈపూరు మరియు దాసు, కొప్పాకల ఓంకార్, కటారి జోజి, పత్తిపాటి బాలయేసు, ఎండూరు సత్యనారాయణ సంఘు పెద్దలు పాల్గొన్నారు.

## శివపార్వతుల విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న సుధీర్ భార్గవ్ రెడ్డి..



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలం లోని కందులవారిపాలెం గ్రామంలో ఆదివారం శ్రీ శివపార్వతుల విగ్రహ ప్రతిష్ట, పోలేరమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ బూతుకూరి వెంకటరెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి నిరంతర శ్రమతో ముందుకు సాగాలి...



వినుకొండ మేజర్ న్యూస్:- ప్రతి విద్యార్థి నిరంతరం చదువులో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ, వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి నిశంకరరావు శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ పాఠశాల నందు విద్యను అభ్యసించి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 591 మార్కులు సాధించిన విప్పర్ల చాతుర్య ను పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు నిశంకరరావు శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నానని,విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తించుకొని, వాటిని సాధించేందుకు గట్టి పట్టుదలతో ముందుకు సాగాలని,విద్యార్థులు పట్టుదలతో ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు దిక్సూచి పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు నిరంతర శ్రమతో ముందుకు సాగాలని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి, మార్గనిర్దేశనం చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అని తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలి : చుండూరు ఉమామహేశ్వరరావు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్: మే నెల రెండవ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు అమరావతి తరలివస్తున్న సందర్భంగా అమరావతి పర్యటన నువిజయవంతం చేసేందుకు బిజెపి కార్యకర్తలు వివిధ. రకాల బాధ్యతలు తీసుకున్నట్లు జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు ఆదివారం తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమం పర్యటనను విజయవంతం చేసే విషయంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ,శాసనమండలి సభ్యులు సోమ వీర్రాజు ,జనతా పార్టీ సంఘటన మంత్రి మధుకర్ జి ,శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు తదితరులుతో పాటు రాష్ట్ర బాధ్యతల లో ఉన్న పార్టీ నాయకులతో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల బాధ్యతలను తీసుకున్నట్లు చుండూరు ఉమామహేశ్వరరావు తెలిపారు.

## కార్యసిద్ధి ఆంజనేయనుకి 108 బిందెలతో అభిషేకార్చన





సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణం, నాగన్న కుంట 22 వార్డు లో వేంచేసియున్న శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవస్థానం 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నుండి గురువారం వరకు ఐదు రోజులు విశేష పూజలను వేదాంతం రమణాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం అమావాస్య పుణ్య తిధి నాడున శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి వారికి 108 బిందెలతో అభిషేకార్చన గావించారు. ఈ అభిషేకార్చన కార్యక్రమంలో సుమారు 250 మంది భక్తులు పాల్గొన్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం రమణాచార్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

## పాకిస్తాన్ తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

కాశ్మీర్లో పర్యాటకు లను దారుణంగా చంపిన పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ సహాయం లో ప్రశాంతంగా ఉన్న కాశ్మీరు ప్రాంతం పర్యాటకుల సందర్శనతో కలకలాడుతుందని, ఇదే అదనుగా భావించిన పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు దేశంలో అలజడిలో సృష్టించటానికి పర్యాటకులను దారుణంగా చంపారని పేర్కొన్నారు. ఈ సంఘటనలో మరణించిన పర్యాటకుల కుటుంబీకులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే చర్యలకు తాము ఎప్పుడూ మద్దతుగా నిలబడతామని ప్రకటించారు.

### ఉగ్ర దాడులను ఖండిస్తూ - వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు కోరుతూ

# ముస్లింల భారీ ర్యాలీ






పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పహల్గాంలో భారతీయులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ..పిడుగురాళ్ల పెద్ద మసీదు నుండి ఐలాండ్ సెంటర్ మీదగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు మత సమావేశాన్ని కాపాడాలని నల్ల చట్టాలను రద్దు చేయాలని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అని నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్తి మౌలానా మహమ్మద్ మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని, ఉగ్రవాదానికి మతానికి సంబంధం లేదని కురాన్ లో ఒక మానవుడిని అన్యాయంగా చంపితే సమస్త మానవాళి ను చంపినట్లే ఒక మానవుడిని కాపాడితే సమస్త మానవాళిని కాపాడినట్టే అని ఉంటుందన్నారు. ఖురాన్ చదివితే వాళ్ళు అన్యాయంగా ఒకరు ప్రాణం తీసేవారు కాదన్నారు. తబ్లిక్ జమాత్ మర్కస్ అమీర్ జిలబుద్ధిన్ మాట్లాడుతూ ఇది ఏ ఒక్క వర్గం పైన జరిగిన దాడి కాదని ఇది హిందుస్థాన్ మీద జరిగిన దాడి అని హిందూ ముస్లిం ఐక్యంగా ఇటువంటి వాటిని ఎదుర్కోవాలన్నారు. మైనార్టీ నాయకులు అమీర్ అలీ మాట్లాడుతూ పహల్గాం లో జరిగిన దాడిని ప్రతి భారతీయుడు ఖండించాలని ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని అన్నారు. దేశంలో ముస్లింలు రాజకీయంగా ఎదగకపోవడంవల్లే కేంద్రం సవరణల పేరుతో నల్ల చట్టాలను చేస్తుందని ముస్లింలు రాజకీయంగా ఎదగాలన్నారు. ఆలే హదీస్ బాధ్యులు సాన్వాజ్ మాట్లాడుతూ అన్యాయం జరిగినప్పుడు వీలైతే చేత్తో ఆపాలి, లేదంటే నోటి మాటతో ఆపాలి, అది కుదరకపోతే మనసులో ఇది తప్పు అనుకోవాలని, ఇస్లాం ఇదే నేర్పిస్తుందని, దాడి చేసిన ఉగ్రవాదులను వేరువేయాలని కోరారు. బీసీ నాయకుడు దూదేకుల కాసిం సైదా మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, హిందూ ముస్లిం ఐక్యంగా ఉండాలని కోరారు. జమాత్ ఏ ఇస్లామీ హిందూ బాధ్యులు కరీం మాట్లాడుతూ ఉగ్రవాదానికి మతం ఉండదని ప్రతి మతంలో ప్రతి ప్రాంతాన్ని బట్టి ఉగ్రవాదులు ఉంటారని, ఉగ్రవాదాన్ని ఒక మతానికి పరిమితం చేస్తున్నారని దుయ్యబెట్టారు. ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు మజీద్, ఆరిఫ్ మాట్లాడుతూ పాల్గంలో జరిగిన దాడిని కొంతమంది తమ స్వార్థ రాజకీయాల కోసం హిందూ ముస్లిం ఐక్యత దెబ్బ కొట్టి రాజకీయ లబ్ధి పొందాలని ముస్లింలపై అసత్య ప్రసాదాలు చేస్తున్నారని, అటువంటి వాటిని తిప్పి కొట్టాలని, వారి ట్రాప్ లో పడవద్దని కోరారు. దేశ ప్రజలకు ఏదైనా సమస్య వస్తే సహాయం చేయడానికి ముందు వరుసలో ముస్లింలు ఉంటారని కరోనా లాంటి విపత్తులు వచ్చినప్పుడు దేశవ్యాప్తంగా ముస్లింలు ఎలా సహాయం చేశారో గుర్తు తెచ్చుకోవాలని అసత్యప్రసారాలు నమ్మొద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా సవరణలు పేరుతో నల్ల చట్టాలను చేస్తుందని వాటిని రద్దు చేసే వరకు రాజ్యాంగబద్ధంగా పోరాడుతామన్నారు. ఈ ర్యాలీలో తబ్లిక్ అమీర్ స్టీల్ ఖాసీం, అబ్దుల్ రజాక్, కౌన్సిలర్ అబ్దుల్లా, ఖాదర్ వలీ, బాబావాలి, పొందుగల గని, జునైద్ భాష, మున్నా, భాష , మోటర్ మస్తాన్ వలి, కౌన్సిలర్ కరిముల్లా, సలాం, ఇమ్రాన్, సలీం, ఉలే మాల్, హిమాములు తదితరులు పాల్గొన్నారు.

### మా పొలాలకు దారి చూపించండి మహాప్రభో...

## చంద్రపాలెంరైతులు



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: పిడుగురాళ్ల రెవెన్యూ విలేజ్ పరిధిలో శివారు గ్రామమైన చంద్రపాలెం లోని రైతులకు పొలాలకు దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 70 ఎకరాల వ్యవసాయ భూములకు రాకపోకలు సాగించే దారిని చల్లా గిరిబాబు అనే రైతు తన పట్టా భూమిలో నుండి దారి ఉందని ఇనుపకంచెను వేసుకున్నారు. దీనితో వెనక వైపునున్న 70 ఎకరాల భూములకు రాకపోకలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బాధిత రైతులు సంబంధిత తహసిల్దార్ని కలిసి వినతి పత్రం అందజేశారు.కావున అధికారులు జోక్యం చేసుకొని రహదారి మార్గం ఏర్పాటు ఏర్పాటు చేయండి మహాప్రభో అని రైతులు వేడుకున్నారు.

### యుటిఎఫ్ ప్రచురించిన బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న డిఇఓ.

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంపునకు యుటిఎఫ్ కృషి అభినందనీయం డిఇఓ ఎల్ చంద్రకళ.ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంపునకు యుటిఎఫ్ చేస్తున్న కృషి అభినంద´నీయమని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్ చంద్రకళ ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌళిక సదుపాయాలు, వసతులు అదేవిధంగా ఇటీవల పదవ తరగతి పరీక్షల ఫలితాలలో చాటిన ప్రతిభతో పాటు రాజ్యాంగ విలువలు, నైతిక విలువలు కాపాడు కుందాం అంటూ యుటిఎఫ్ ప్రచురించిన బ్రోచర్లను జిల్లా విద్యాశాఖ అధికారిని శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలను, అధికారులను ప్రశ్నిస్తూనే మరోవైపు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి, అడ్మిషన్ల సంఖ్య పెంచడంలో భాగస్వాములు కావడం అడ్మిషన్ల సంఖ్య పెంపునకు వినూత్నంగా “ఎక్కడికో ఎందుకు దండగ ఫీజులు లేని ప్రభుత్వ బడి మన ఊరిలో ఉండగ” అంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో జిసిడిఓ డి.రేణుక, కామన్ ఎగ్జామినేషన్ బోర్డు జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఏ భాగ్యశ్రీదేవి, జిల్లా కార్యదర్శిలు కె. తిరుపతి స్వామి, టి వెంకటేశ్వర్లు,ఎన్. సుందరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఎన్నిక

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**

పట్టణంలోని జానపాడు రోడ్డులో గల సత్య సాయి కళ్యాణ మండపం నందు పిడుగురాళ్ల పరిసర ప్రాంత మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. మ్యారేజి బ్యూరో అసోసియేషన్ ఉపాధ్యక్షులైన మేడం చెవిటి రెడ్డి అధ్యక్షతన శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం నిర్వహించారు. అధ్యక్షుడిగా మేడగం చౌటిరెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ సైదా, కార్యదర్శి కటారు శివయ్య, సహాయ కార్యదర్శి కడియం సాయిబాబు, ట్రెజరర్ బండి వెంకటరెడ్డిలను ఎంపిక చేయటం జరిగింది. కార్యవర్గ సభ్యులను తదుపరి సమావేశంలో ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశాలు ఉచితం

- విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేదలకే..
- అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నసీర్
- ఆంధ్రప్రదేశ్ సిటిజన్స్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విద్యాహక్కు చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర, సిలబస్ అనుసరించే కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా ప్రవేశాలు కల్పించాలని, దీన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. విద్యా హక్కు చట్టంపై ఆంధ్రప్రదేశ్ సిటిజన్స్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జిలాని ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన పోస్టర్ ఆదివారం ఎమ్మెల్యే నసీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. పదో తరగతి ఫలితాల్లోనూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. రాష్ట్ర సిలబస్ అనుసరిస్తోన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు విద్యా హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అనంతరం షేక్ జిలాని మాట్లాడుతూ రాష్ట్ర సిలబస్ అమలు చేస్తోన్న పాఠశాలల్లో అయితే ఐదు సంవత్సరాలు, కేంద్ర సిలబస్ పాఠశాలల్లో అయితే ఆరు సంవత్సరాలు నిండిన విద్యార్థులు అర్హులని చెప్పారు. వివరాలకు www.cse.ap.gov.in వెబ్ సైట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# మేయర్ అభ్యర్థి అచ్చాల వెంకటరెడ్డికి బీఫామ్ అందజేత..

## పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నాం - వైసీపీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో మేయర్‌అభ్యర్థి కోసం జరుగుతున్న ఎన్నికలలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 30 డివిజన్ కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డిని మేయర్ అభ్యర్థిగా పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు అచ్చాల వెంకటరెడ్డి తోనూ, పార్టీ ముఖ్య నాయకులతోనూ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గం ఇన్చార్జి, నగరపాల సంస్థ డిప్యూటీ మేయర్ వనమ బాల వజ్ర బాబుతో కలిసి కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డికి పార్టీ తరఫున బీఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు తో పాటు తాడికొండ వైసీపీ ఇంచార్జి, డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్ర బాబు, నగర కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణమాచారి, సుబ్బారెడ్డి , దూపాటి వంశీ, కె.గురువయ్య, షేక్ రోషన్ తదితరులు ఉన్నారు.



# బాల త్రిపుర సుందరిదేవిని దర్శించిన జూలకంటి దంపతులు

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్**

ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శోభారాణి ఆదివారం సందర్శించారు. ఉదయం ఆలయ ప్రాంగణానికి చేరుకున్న దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆపై అమ్మవారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు, విశిష్ట హోమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం ఆలయ అర్చకులు జూలకంటి దంపతులకు ప్రత్యేక ప్రసాదం అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఆలయంలో మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక మంగళవాయిద్యాల ధ్వనులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, “మాచర్ల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, అభివృద్ధిలో ముందుకు సాగాలని మేము అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నాం. ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు. ప్రజలు కూడా భక్తి శ్రద్ధలతో అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు. పూజా కార్యక్రమాల్లో మాచర్ల నియోజకవర్గానికి చెందిన కొందరు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది.




18 వసంతాల ‘నేటి దినపత్రిక సూర్య’ మహాయజ్ఞంలో ‘నేటి దినపత్రిక సూర్య’ అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన ‘నేటి దినపత్రిక సూర్య’ కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

“నేటి దినపత్రిక సూర్య” ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి. సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి. సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్. సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్. సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు. సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్. సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్. సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్. సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్. సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు. సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్. సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్. సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్. సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్. సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్. సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్. సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్. సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్. సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్. సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్. సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్. సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్. సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్. సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్. సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్. సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్. సెల్ : 7396234032

“నేటి దినపత్రిక సూర్య”
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.